# ONE DAY NATIONAL WORKSHOP
# on
# "Big Data Applications in Drug Repurposing (BDADR- 17)"
# October 23rd 2017

**KEYNOTE SPEAKER**

**Prof. Vladimir Poroikov**
Head of Department for Bioinformatics and Laboratory for Structure- Function Based Drug Design, Institute of Biomedical Chemistry, Pogodinskaya Str., 10/8,Moscow, 119121, Russia

**RESOURCE PERSONS**

**1. Prof. Rakesh Kumar Sahay**
Department of Endocrinology,Osmania General Hospital and Osmania Medical College,Hyderabad, India

**2. Prof. Manisha Sahay**
Head, Department of Nephrology, Osmania General Hospital and Osmania Medical College, Hyderabad, India

**3. Prof. Rajesh Kumar Goel**
Professor and Former Head, Department of Pharmaceutical Sciences and Drug Research, Punjabi University, Patiala 147002, Punjab India

**4. Dr. Druzhilovskiy Dmitriy**
Scientist, Department for Bioinformatics and Laboratory for Structure-Function Based Drug Design, Institute of Biomedical Chemistry, Pogodinskaya Str., 10/8,Moscow, 119121, Russia

*For Further Information, please contact*
**Dr. Rambabu Gundla**
Convener & Head, Department of Chemistry
GITAM University – Hyderabad
Mobile: +91-9849869933, 9177712000,
E-mail: rambabu.gundla@gitam.edu, nareshkumar.katari@gitam.edu

# Workshop on Big Data Applications held in GITAM

A one-day national workshop on Big Data Applications in Drug Re-purposing, was jointly organised by the Department of Chemistry and IT, Gitam University and Centre for Molecular Modelling, IICT on Monday. It saw the participation of around a 100 students from across country. It was discussed that diabetes is a global health emergency with around 415 mn adults across the world being affected by it.

THE NEW INDIAN EXPRESS Tue, 24 October 2017
epaper.newindianexpress.com//c/23



# కాటేస్తున్న మధుమేహం: డాక్టర్ రాకేష్

**ప్రతి ఏడు సెకన్లకు ఒకరు మత్యువాత ' ఆహారపు అలవాట్లు, శారీరక వ్యాయామం ద్వారా అదుపు**

**గీతం జాతీయ కార్యశాలలో పాల్గొన్న దేశ విదేశీ ప్రముఖులు**






**పటాన్‌చెరు మేజర్‌న్యూస్:**

చక్కెర వ్యాధి (మధుమేహం) వల్ల ప్రతి ఏడు సెకన్లకు ఒకరు మత్యువాత పడుతున్నారని, చాలామందికి ఆ వ్యాధి ఉన్న విషయమే తెలియడంలేదని ఉస్మానియా వైద్య కళాశాల ఎండోక్రినాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ రాకేష్ కుమార్ సహాయ్ అన్నారు. గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లోని కెమిస్ట్రీ-ఐటీ విభాగాలతో పాటు హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) సంయుక్త ఆధ్వర్యంలో 'బిగ్ డేటా అప్లికేషన్స్ ఇన్ డ్రగ్ రీపర్పసింగ్' అనే అంశంపై సోమవారం ఒకరోజు జాతీయ కార్యశాల నిర్వహించారు. 'బిగ్ డేటాను వినియోగించి మధుమేహాన్ని కనుగొని నివారించడం' అనే అంశంపై డాక్టర్ రాకేష్ కీలకోపన్యాసం చేశారు. ప్రస్తుతం 41.5 కోట్ల మంది మధుమేహం బారిన పడ్డారని, 2040 నాటికి ఆ సంఖ్య 64.2 కోట్ల పెరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం ప్రతి 11 మంది పెద్దలలో ఒకరు మధుమేహంతో బాధపడుతున్నారని, ప్రతి పదిమందిలో ఒకరికి సోకే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. పేదలు, మధ్యతరగతి ప్రజలే ఈ వ్యాధి బారిన ఎక్కువగా పడుతున్నారని, కేవలం ఆరు శాతం మందే ఆ వ్యాధిని అదుపులో పెట్టుకోగలుగుతున్నారంటూ రాకేష్ ఆవేదన వెలిబుచ్చారు. అధిక రక్తపోటు, పొగతాగడం, నిశ్చల జీవనశైలి, అధిక బరువు, అత్యధిక కొవ్వు -కొలెస్ట్రాల్, కుటుంబ చరిత్ర వంటివి చక్కెర వ్యాధికి కారణమవుతున్నాయని, సమతుల ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయడం, జీవన శైలిని మార్చుకోవడం ద్వారా ఈ వ్యాధిని నిదానింపచేయవచ్చని ఆయన అన్నారు. శాస్త్రవేత్తలు, డాక్టర్లు, విద్యారంగ నిపుణులు సంయుక్తంగా పరిశోధనలు చేపట్టడం ద్వారా చాలా వ్యాధుల మూల కారణా లను కనుగొనవచ్చని ఉస్మానియా వైద్య కళాశాలలోని నెఫ్రాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ మనీషా సహాయ్ అభిప్రాయపడ్డారు. వ్యాధి కారణం ఏమిటో తెలుసుకోకుండానే చాలామంది కిడ్నీ పాడైన రోగులకు వైద్యం చేయాల్సి రావడం పట్ల ఆమె విచారం వెలిబుచ్చారు. మాస్కో (రష్యా)లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బయోమెడికల్ కెమిస్ట్రీకి చెందిన ప్రొఫెసర్ వ్లాదిమిర్ పొరొయికోవ్, డాక్టర్ ద్రుజిలోవిస్కీ దిమిత్రీ, ఐఐసీటీకి చెందిన డాక్టర్ జి.నరహరి శాస్త్రి, డాక్టర్ రాధాకష్ణ, పాటియాలోని పంజాబ్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ ప్రొఫెసర్ రాజేష్ కుమార్ గోయల్‌లు ఆత్మీయ అతిథులుగా ఈ కార్యశాలలో పాల్గొని బిగ్ డేటా ద్వారా తమ పరిశోధనా విశేషాలను వివరించారు. అతిథులందరినీ గీతం అధికారులు సత్కరించారు. గీతం హైదరాబాద్ ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్.శివప్రసాద్ సభాధ్యక్షత వహించగా, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీహెచ్.సంజయ్, ఐటీ-కెమిస్ట్రీ విభాగాధిపతులు డాక్టర్ ఎం.అక్కలక్ష్మి, డాక్టర్ జి.రాంబాబు తదితరులు ఈ వర్క్‌షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. దేశ నలుమూలల నుంచి వచ్చిన దాదాపు 100 మంది విద్యార్థులు, పరిశోధకులు ఈ కార్యశాలలో బిగ్ డేటాను వినియోగించి కొత్త ఔషధాలను కనుగొనడం. ఔషధాల పునర్వినియోగం వంటి పలు అంశాలను తెలుసుకున్నారు.